# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
29.03.2024

24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,000.00 | 39 ℃ | సంపుటి:3 | సంచిక:158

www.vishalabharati.com




# 'పాలమూరు'కు జాతీయ హోదా ఇవ్వలేం

- ప్రాజెక్టు ప్రతిపాదనలు వెనక్కి పంపాం
- న్యాయపరమైన చిక్కులు ఉన్నాయి
- కృష్ణా జలాల వివాదం కోర్టులో ఉంది
- ప్రస్తుతానికి సాంకేతిక, ఆర్థిక అంచనా సాధ్యం కాదు
- ఈ ప్రక్రియ చేయకుండా జాతీయ హోదా ఇవ్వలేం
- లోక్‌సభలో కేంద్ర జలశక్తి మంత్రి ఆన్సర్

"తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. లోక్‌సభ సాక్షిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు నివేదిక ఇచ్చారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కృష్ణా జలాలపై కోర్టు వివాదం నేపథ్యంలో పాలమూరు ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జల శక్తి శాఖ తేల్చిచెప్పింది.

ఈ నేపథ్యంలో పాలమూరు జాతీయ హోదా కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వెనక్కి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు

..మిగతా 2 లో



# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

- మంత్రి పదవి కోసం ఢిల్లీలో ఎమ్మెల్యేల లాబీయింగ్
- అసెంబ్లీ ముగియగానే హస్తిన బాట
- ఖర్గే, మీనాక్షిలను కలుస్తున్న నేతలు
- కేబినెట్‌లో చోటివ్వాలని విన్నపాలు
- ఇప్పటికే ఢిల్లీ వెళ్లిన దొంతి, మల్‌రెడ్డి, మరళీనాయక్
- నేడో రేపో మరింత మంది ఢిల్లీకి పయనం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియడంతో.. తెలంగాణ రాజకీయం హైదరాబాద్ నుంచి హస్తినకు మారింది. మంత్రి పదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీలో క్యూ కడుతున్నారు. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అని కాంగ్రెస్ హైకమాండ్‌ను బతిమాలుకుంటున్నారు. సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని పార్టీ పెద్దలను వేడుకుంటున్నారు. సామాజికవర్గానికి

..మిగతా 2 లో



# తాగునీటి సమస్య మాట వినపడొద్దు

- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి
- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు బిల్లుల చెల్లింపులు
- జూన్ నెలాఖరుకు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పూర్తి కావాలి
- వరంగల్ జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ సమీక్ష

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో

..మిగతా 2 లో

# మయన్మార్, బ్యాంకాక్‌లలో భారీ భూకంపం


- కుప్పకూలిన పెద్ద పెద్ద భవనాలు
- నదిలో పడిపోయిన వంతెన
- 12 నిమిషాల్లో రెండు సార్లు భూ ప్రకంపనలు
- రిక్టర్‌స్కేలుపై 6,4, 7.7గా నమోదు
- మయన్మార్‌లో 50 మంది మృతి
- భవనాల శిథిలాల కింద వందలాది మంది
- తృటిలో తప్పించుకున్న రామగుండం ఎమ్మెల్యే



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మయన్మార్, బ్యాంకాక్‌ను శుక్రవారం వరుస భూకంపాలు వణికించాయి. 12 నిమిషాల వ్యవధిలో రెండు సార్లు భారీ భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 6.4, 7.7గా నమోదైంది. ఈ భూకంపం

..మిగతా 2 లో



# పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య

- గొడ్డలితో నరికి యువకుడి దారుణ హత్య
- కూతురిని ప్రేమించినందుకు చంపిన తండ్రి
- డెత్‌డేగా మారిన యువకుడి బర్త్‌డే

# భూకబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై విచారణ


- మోకిలా పోలీసు స్టేషన్ హాజరైన బీఆర్ఎస్ నేత
- అరెస్టు చేయొద్దన్న సర్వోన్నత న్యాయస్థానం
- విచారణకు సహకరించాలని సూచన



..మిగతా 2 లో

# కోహ్లీ దెబ్బకు ధోనీ అవుట్

- చెన్నై సూపర్ కింగ్స్‌పై ఆర్సీబీ సూపర్ విక్టరీ
- 50 పరుగుల తేడాతో ఘన విజయం



**విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:**

చెన్నై చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో RCB విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్ పై 50 పరుగుల తేడాతో గెలిచింది.197 పరుగుల విజయ లక్ష్యంగా బరిలోకి దిగిన CSK టార్గెట్ రీచ్ అవడంలో విఫలమైంది. చైన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లకు 8 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది.సీఎస్ కే బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. మొదటనుంచి టపటపా వికెట్లు కోల్పోయిన CSK టార్గెట్ ఛేదించడంతో చతికిలపడింది. ఒక్క రచిన్ రవీంద్ర (41) , ధోనీ (30) పరుగులు తప్పా ఏ బ్యాటర్ కూడా ఎక్కువ స్కోరు చేయలేకపోయారు. చివరి ఓవర్లో ధోనీ వరుసగా రెండు సిక్స్‌లు, ఒక ఫోర్ బాదాడు.

చెన్నై సూపర్ కింగ్స్ స్కోర్లు:148(8 వికెట్లు). రచిన్ రవీంద్ర (41), ఎంఎస్ ధోని (30), రవీంద్ర జడేజా (25), శివం దుబే( 19), రవిచంద్రన్ అశ్విన్(11), రాహుల్ త్రిపాఠి (5), రుతురాజ్ గైక్వాడ్(0), దీపక్ హుడా( 4) , సాన్ కుర్రాన్ (8).

టాస్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 7 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. దీంతో చెన్నై జట్టుకు 197 పరుగుల టార్గెట్ పెట్టింది. RCB కెప్టెన్ పాటిదార్ 51 పరుగులతో జట్టును ముందుండి నడిపించాడు. ఫిల్ సాల్ట్ 32,

..మిగతా 2 లో

# మోడీ పవర్‌ఫుల్

## దేశంలో ఆయనే నెం.1



- రెండో స్థానంలో అమిత్‌షా
- తొమ్మిదో స్థానంలో రాహుల్ గాంధీ
- 14వ ప్లేస్‌లో ఏపీ సీఎం చంద్రబాబు
- 28వ స్థానంలో సీఎం రేవంత్‌రెడ్డి
- క్రికెటర్ రోహిత్ శర్మకు 48వ స్థానం
- 73వ స్థానంలో జనసేన అధినేత పవన్
- దేశంలో 100 మంది శక్తివంతుల జాబితా విడుదల చేసిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇండియన్ ఎక్స్ ప్రెస్ మోస్ట్ పవర్ ఫుల్ ఇండియన్స్ జాబితా రిలీజైంది. వరుసగా మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ టాప్ పొజిషన్ లో నిలిచారు. జవహర్ లాల్ నెహ్రూ తర్వాత మూడో సారి కేంద్రంలో పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాదరణ తగ్గకుండా చేసిందని నివేది తెలిపింది. రెండో స్థానంలో అమిత్ షా, మూడో స్థానంలో కేంద్రమంత్రి జైశంకర్, నాలుగో స్థానంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసద్దుదీన్ ఒవైసీ, ఐకానిక్ స్టార్ అల్లుఅర్జున్ కు జాబితాలో చోటు దక్కింది.

**28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 లో 28 వస్థానంలో నిలిచారు. గతంలో ఆయన స్థానం 38గా ఉండేది. పది ర్యాంకులు మెరుగు

..మిగతా 2 లో


vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కోహ్లీ దెబ్బకు ధోనీ అవుట్




విరాట్ కోహ్లీ 31, పడిక్కల్ 27 కొద్దిపాటి బ్యాట్ ఝులిపించగా.. మిగతా వాళ్లు ఏమాత్రం పెద్దగా ఆడలేదు. చివరి ఓవర్‌లో సామ్ కుర్రాన్ బౌలింగ్‌లో టిమ్ డేవిడ్ వరుసగా మూడు సిక్సర్లు కొట్టి స్కోరును 200 పరుగులకు దగ్గరగా తీసుకెళ్లాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 3, పతిరానా 2 వికెట్లు పడగొట్టగా, ఖలీల్, అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు.



# తాగునీటి సమస్య మాట వినపడొద్దు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తవగానే లక్ష రూపాయిలు ఇస్తుందని అన్నారు. బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటి వరకు కేటాయించని 2 బీహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని , అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో కానీ పట్టణంలో కానీ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని, ప్రజలకు ఎక్కడా తాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా, నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవికి ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బీ సెక్రటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

మొదటి పేజీ తరువాయి

న్యాయం జరగడం కోసమే ఢిల్లీకి వచ్చామని చెబుతున్నప్పటికీ వ్యక్తిగతంగా ఎవరికి వారు తమకు మంత్రి పదవి కావాలనే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా ఢిల్లీకి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వచ్చి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ మల్లికార్జున ఖర్గేను కలిశారు. తనకు ఈ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని ఖర్గేను మాధవరెడ్డి కోరినట్లు సమాచారం. తనకు గాడ్‌ఫాదర్ ఎవరూ లేరని, తాను ఇండిపెండెంట్‌గా కూడా గెలుస్తున్నానని అధిష్టానం దృష్టికి తీసుకొచ్చారు. దొంతి మాధవరెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా ఢిల్లీకి వచ్చి హైకమాండ్ పెద్దలను కలిశారు. వీరితో పాటు పలువురు ఎస్సీ(మాదిగ), ఎస్టీ(లంబాడ) సామాజిక వర్గ నేతలు కూడా స్వయంగా ఢిల్లీకి వచ్చి మీనాక్షి నటరాజన్, ఖర్గేలను కలిశారు. తమ సామాజిక వర్గాలకు మంత్రివర్గ విస్తరణలో అవకాశమివ్వాలని వారు పార్టీ అగ్రనేతలను గట్టిగానే కోరినట్లు చెబుతున్నారు. వీరితో పాటు మరి కొందరు నేతలు కూడా త్వరలో ఢిల్లీకి వచ్చి లాబీయింగ్ మొదలు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే మీనాక్షి నటరాజన్ ఇంఛార్జ్‌గా వచ్చిన తర్వాత కాంగ్రెస్‌లో ఎవరూ ఏది వ్యక్తిగతంగా అడగాల్సిన అవసరం లేదని, కష్టపడ్డ వారిని పార్టీయే గుర్తించి పదవులిస్తుందన్న ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతం దీనికి భిన్నంగా కాంగ్రెస్ రొటీన్ కల్చర్‌లో భాగంగానే నేతలు ఢిల్లీ బాట పట్టి లాబీయింగ్ మొదలెట్టడం హాట్‌టాపిక్‌గా మారింది.

**రేసులో పలువురు నేతలు..**





ఉగాది తర్వాత ఏప్రిల్ మొదటి వారంలో కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జోరుగా జరుగుతున్న విషం తెలిసిందే. ఇప్పటివరకు మంత్రి పదవులు దక్కని ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు కాబోయే మంత్రుల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. వివేక్ పేరు దాదాపు ఫైనల్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవలే అసెంబ్లీ లాబీల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా వివేక్‌ను కలిసి మంత్రి పదవి ఛాన్స్ కొట్టేశారుగా అని విష్ చేయడం చర్చనీయాంశమైంది. దీంతో వివేక్‌కు ఖచ్చితంగా కేబినెట్‌లో బెర్త దక్కనుందన్న సంకేతాలు బలంగా వెళ్లాయి. ఇదే మాదిగ నేతల అసంతృప్తికి కారణమైంది. జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయించాలని, మాదిగలకు కేవలం ఒక్క పదవి మాత్రమే దక్కిందని వారు వాపోతున్నారు. తమ జనాభా ప్రకారం మరో బెర్త్ కావాల్సిందేనని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని వారు ఏఐసీసీ నేత మల్లికార్జున్ ఖర్గేను కలిసి వివరించారు. దీంతో పాటు సీతక్కకు హోం మంత్రి పదవి ఇచ్చి ఎస్టీలకు ఒకే ఒక్క బెర్త్‌తో సరిపెడతారన్న ప్రచారమూ ఎక్కువే జరిగింది. దీంతో లంబాడా నేతలు అలర్ట్ అయ్యారు. తాజాగా మురళినాయక్ కూడా ఢిల్లీ వెళ్లి మంత్రి పదవి కోసం పార్టీ పెద్దలతో లాబీయింగ్ చేస్తున్నారు. ఈసారికి విస్తరణలో ఒక రెడ్డి, ఇద్దరు బీసీలు, ఒక ఎస్సీకి మొత్తం నలుగురికి పదవులిచ్చి సరిపెడదామని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు చెబుతున్నారు.

ఇక కేబినెట్ రేసులో బీసీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి వాకాటి శ్రీహరి ముదిరాజ్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బీర్ల అయిలయ్య, కరీంనగర్ జిల్లాకు చెందిన ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. అదే విధంగా రెడ్లలో నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే కేబినెట్‌లో బెర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. చామల గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫర్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఇస్తే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కేబినెట్‌లో కొనసాగిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

### హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చోటు కల్పించాల్సిందే..

**హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తనకు అవకాశమివ్వాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటినుంచో కోరుతున్నారు. ఈయన తాజాగా ఢిల్లీ వెళ్లి మరీ తన ప్రయత్నాలు తాను కొనసాగిస్తున్నారు. కేబినెట్ విస్తరణ చర్చ నేపథ్యంలో పార్టీ అధిష్టానం పిలుపుతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సోమవారం ఢిల్లీ వెళ్లి పార్టీ అగ్రేతలతో మంత్రి వర్గ విస్తరణపై చర్చించి వచ్చిన విషయయం తెలిసిందే. రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ప్రస్తుతం ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి ఎవరెవరికి ఇవ్వాలన్నదానిపై నేతలంతా తీవ్ర కసరత్తు చేశారు. సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మంత్రి పదవులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని సీఎం, డిప్యూటీసీఎంలు కోరారు. వీరంతా ఇచ్చిన జాబితాల నుంచి అధిష్టానం ఫైనల్ లిస్టు రూపొందించాల్సి ఉంటుంది. ఇది ఉగాదిలోపుకానీ ఏప్రిల్ మొదటివారంలో పూర్తవుతుందా లేదంటే కేబినెట్ విస్తరణ మళ్లీ వాయిదా పడుతుందా అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది.**

# భూకబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై విచారణ

- **మోకిలా పోలీసు స్టేషన్ హాజరైన బీఆర్ఎస్ నేత**
- **అరెస్టు చేయొద్దన్న సర్వోన్నత న్యాయస్థానం**
- **విచారణకు సహకరించాలని సూచన**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రంగారెడ్డి మోకిలా పీఎస్‌లో విచారణకు హాజరయ్యారు ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. మోకిలాలో 114 ఎకరాల ల్యాండ్ కబ్జా కేసులో విచారణకు హాజరయ్యారు. గతంలో ల్యాండ్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో జీవన్‌రెడ్డిపై కేసు నమోదయిన సంగతి తెలిసిదే.. ముందస్తు బెయిల్‌తో పాటు అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు జీవన్‌రెడ్డి. విచారణకు సహకరించాలని సుప్రీం ఆదేశాలివ్వడంతో మార్చి 28న మోకిలా పీఎస్‌లో పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు జీవన్ రెడ్డి.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం టంగుటూరు గ్రామంలో, చేవెళ్ల మండలం ఎర్లపల్లిలో భూవివాదానికి సంబంధించి జీవన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై మోకిలా, చేవెళ్ల పోలీసు స్టేషన్‌లలో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే.. 170 ఎకరాల్లో 93 ఎకరాలను మాత్రమే విక్రయించగా మిగిలిన భూమి తమదేనంటూ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారంటూ చైతన్య రిసార్ట్స్‌కు చెందిన సామ దామోదర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు నమోదు చేసిన కేసుల్లో స్టే మంజూరు చేయాలని కోరుతూ జీవన్ రెడ్డి .. దాఖలు చేసిన పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. కేసుల దర్యాప్తుపై నిలిపివేత ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చింది. దీంతో మోకిల పోలీసులు జీవన్ రెడ్డికి పోలీసులు నోటీసులివ్వగా ఇవాళ హాజరయ్యారు.





# పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య

- **గొడ్డలితో నరికి యువకుడి దారుణ హత్య**
- **కూతురిని ప్రేమించినందుకు చంపిన తండ్రి**
- **డెత్‌డేగా మారిన యువకుడి బర్త్‌డే**
- **కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. ప్రేమించిన పాపానికి యువతి తండ్రి గొడ్డలితో దాడి చేసి యువకుడిని అతి కిరాతకంగా నరికి చంపాడు. జిల్లాలోని ఎలిగేడు మండల పరిధిలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్, అదే గ్రామానికి చెందిన ఓ యువతి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరు కులాలు వేరు కావడంతో ప్రేమకు యువతి తండ్రి అడ్డు చెప్పాడు. ఇక నుంచి అమ్మాయితో మాట్లాడొద్దని సాయికుమార్ ను హెచ్చరించాడు. కానీ అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ మాట్లాడుకోవడం, ప్రేమించుకోవడం ఆపలేదు. దీంతో యువతి తండ్రి ఆగ్రహంతో రగిలిపోయాడు. ఎలాగైనా ప్రియుడిని చంపాలని అమ్మాయి తండ్రి అనుకున్నాడు.. దీనికోసం ఓ పథకాన్ని రచించి దాన్ని అమలు చేశాడు. ఈ క్రమంలోనే గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి సాయికుమార్ తన స్నేహితులతో కూర్చుని వారితో మాట్లాడుతున్నాడు. ఇదే సమయంలో అమ్మాయి తండ్రి గొడ్డలితో అక్కడికి చేరుకున్నాడు. అనంతరం ఒక్కసారిగా గొడ్డలితో విచక్షణా రహితంగా సాయి కుమార్‌పై దాడి చేశాడు. దీంతో సాయికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం అతని స్నేహితులు, కుటుంబ సభ్యులు సాయికుమార్ ను హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందిస్తుండగానే సాయికుమార్ మృతి చెందాడు. అయితే, ప్రేమ వ్యవహారంలో సాయికుమార్ పుట్టినరోజు నాడే మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెడ్ బాడీని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హత్య నేపథ్యంలో గ్రామంలో గొడవలు జరిగే అవకాశం ఉండటంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





# మోడీ పవర్‌ఫుల్

మొదటి పేజీ తరువాయి

పడటం విశేషం. 2021లో టీపీసీసీ చీఫ్‌గా నియమితులైన తర్వాత పార్టీలో అసంతృప్తిని ఎదుర్కోవడంతోపాటు వర్గపోరుతో కూడిన కాంగ్రెస్ పార్టీని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయంవైపు నడిపించారని ఈ నివేదిక పేర్కొన్నది. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను ఓడించి ఆ పార్టీకి షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి బయటివ్యక్తి అని కనిపించినప్పటికీ ఆ విమర్శలన్నింటినీ దాటుకుని పార్టీని విజయతీరంవైపు నడిపినట్లు ఈ రిపోర్టు తెలిపింది. ఆరు గ్యారెంటీల హామీ అమలు ఆయన ముందున్న ప్రధానమైన సవాలు అని పేర్కొంది ఐఈ-100 నివేదిక. యాక్టివ్ అవుతున్న బీజేపీని ఎదుర్కోవడం ఆయనకు సవాలు అని తెలిపింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీని గెలిపించుకోవాల్సి ఉందని సూచించింది.

**14వ ప్లేస్‌లో చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు కు జాబితాలో 14వ స్థానం దక్కింది. వైసీపీని ఓడించేందుకు కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు, 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకొని విజయం సాధించారని తెలిపింది. గత ఏడాది జాబితాలో కనిపించని చంద్రబాబు ఈ సారి ఏకంగా 14వ ప్లేస్‌లో నిలవడం విశేషం. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్ర@2047ను అమలు చేయడం, సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొన్నది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతేడాది ఈ జాబితా చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు.

**బన్నీకి 92, రోహిత్ శర్మకు 48**

పుష్ప-2 సినిమాతో ప్రపంచ స్థాయిలో సత్తా చాటిన అల్లు అర్జున్ కు ఈ జాబితాలో 92వ స్థానం దక్కడం విశేషం. బన్నీ మినహా మిగతా టాలీవుడ్ నటులెవరికీ స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్ శర్మ 48, విరాట్ కోహ్లీకి 72, బుమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100 ర్యాంక్‌లో ఈ జాబితాలో ఆఖరిలో నిలిచారు. వీరితోపాటు 10, 11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ, గౌతం అదానీలు నిలిచారు. చెస్ విశ్వనాథ్, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

**కేసీఆర్, జగన్‌కు దక్కని చోటు..**

జాబితాలో తెలంగాణ, ఏపీ తాజా మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు చోటు దక్కలేదు. బీహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 86, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి. ఇటీవల ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ స్థానం సాధించడం విశేషం.

# ఉగాది తర్వాత ఏఐ సిటీకి భూమి పూజ

- **200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం**
- **ప్రతిభగల యువతే తెలంగాణకు అతి పెద్ద ఆస్తి**
- **ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఉగాది తర్వాత 'ఏఐ ఫ్యూచర్ సిటీ'కి భూమి పూజ ఉంటుందన్నారు. 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే అనేక దిగ్గజ టెక్ సంస్థలు ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ రంగంలో తెలంగాణ హబ్‌గా మారుతుందన్నారు. "డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను ప్రారంభించాం. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లోనూ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. టెక్నాలజీ అంటేనే ప్రపంచం హైదరాబాద్ వైపు చూడాలి. అలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పారిశ్రామికవేత్తలు ఎదిగితే... రాష్ట్రం కూడా వృద్ధి చెందుతుంది. ప్రతిభగల యువతే తెలంగాణకు ఉన్న అతి పెద్ద ఆస్తి" అని అన్నారు

# 'పాలమూరు'కు జాతీయ హోదా ఇవ్వలేం

మొదటి పేజీ తరువాయి

రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కాగా, పాలమూరు ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థ మేఘా భారీ అక్రమాలకు పాల్పడిందని మాజీమంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి వేసిన కేసు కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులో నడుస్తున్న విషయం తెలిసిందే. మేఘా వేల కోట్ల అవినీతికి పాల్పడిందని నాగం తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## దర్యాప్తునకు సహకరించండి..
## నటి విష్ణుప్రియకు హైకోర్టు ఆదేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బెట్టింగ్ యాప్స్ కేసులో నటి విష్ణుప్రియ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. మియాపూర్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని నటి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి, దర్యాప్తుపై స్టే విధించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దర్యాప్తునకు సహకరించాలని విష్ణుప్రియను ఆదేశించిన కోర్టు.. చట్ట ప్రకారం ముందుకెళ్లాలని పోలీసులకు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం చేసిన పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# నాడు సాహు మహారాజ్... నేడు రేవంతన్న..!

**చరిత్రను ఎవరు విస్మరించినా... వారంతా చరిత్ర కాలగర్భంలో కలసిపోతారన్నది ఒక అభ్యుదయ కవి చెప్పిన మాట. ఇది అక్షరసత్యం. తెలంగాణ పిత, బాపుగా పిలిపించుకున్న ఒకాయన బీసీలకు రిజర్వేషన్లు తగ్గించి... మన సమకాలీన చరిత్రలో... చరిత్ర హీనుడిగా మిగిలిపోయారు. అందుకే, ఆయనకి ఇటీవల ఎన్నికల్లో తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ లోకం తగిన బుద్ధి చెప్పింది. ఆయన ప్రస్తుతం ఫాంహౌస్‌కు పరిమితం అయ్యారు. అందుకే తెలంగాణ ప్రాంతానికి చెందిన బడుగు, బలహీనవర్గాలకి... ఈ ఏరియాలోని భూమి బిడ్డలకు న్యాయం చేసేందుకు ఒక రెడ్డి బిడ్డ రేవంత్ రెడ్డి రూపంలో తెరపైకి వచ్చారు.ఆయనకు ముఖ్యమంత్రి పదవి రాగానే... రాష్ట్రంలో రెడ్డి రాజ్యం మళ్ళీ వచ్చిందని అందరూ విశ్లేషించారు, వ్యాఖ్యానించారు. గతంలో నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డిలను చూసిన తర్వాత అందరూ చేసిన విశ్లేషణలను కొంత నిజమే అనుకున్నాం. కానీ, రేవంత్ రెడ్డి పాలన చూసిన తర్వాత వారందరి విశ్లేషణలు తప్పు అని తేలింది. ఇటీవల ఎస్సీ, బీసీలకు అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన న్యాయానికి అందరం అభినందించాల్సి ఉన్నది.**



ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించడం యావత్ దేశానికే ఆదర్శం. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం పొందడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత, బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో కూడా సీఎం రేవంత్ చేసిన కృషి అజరామరం. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బడుగు వర్గాలంతా కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉంది. 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకం అయితే వాటిని చట్టబద్ధం చేయడం విప్లవాత్మకంగా చెప్పవచ్చు.

భూగోళ శాస్త్రం మన అందరికీ తెలిసే ఉంటుంది. దీన్నే ఇంగ్లీషులో జియోగ్రఫీ అంటాం. అందులో ప్రధానంగా భూకేంద్రక సిద్ధాంతం... సూర్యకేంద్రక సిద్ధాంతం అని రెండు కీలకమైనవి ఉంటాయి. భూమి కేంద్రంగా వ్యవస్థను వ్యాఖ్యానించడం... విశ్లేషించడాన్ని భూకేంద్ర సిద్ధాంతం అంటాం. సూర్యుని కేంద్రంగా విశ్లేషించడాన్ని సూర్యకేంద్రక సిద్ధాంతం అంటాం. సరిగ్గా ఇదే విధంగా తెలంగాణలోనూ రెండు సిద్ధాంతాలు ఉన్నాయి. ఒకటి రేవంత్ నేతృత్వంలోని సామాజిక సానుకూల వ్యవస్థ... ఇంకొకటి కేసీఆర్ నేతృత్వంలోని భూస్వామిక సిద్ధాంతం. గత పదేండ్లు భూకేంద్ర సిద్ధాంత స్వరూప పాలనలో మగ్గిన తెలంగాణ ప్రజలు... ఈ మధ్యనే రేవంత్ నేతృత్వంలోని సూర్యకేంద్ర సిద్ధాంతంలోకి వచ్చారు. భూకేంద్ర సిద్ధాంతం ప్రస్తుతం వ్యాలిడిటీలో లేదు. కేసీఆర్ కూడా రాష్ట్ర రాజకీయాల్లో వ్యాలిటిడీ కోల్పోయారు. తెలంగాణ సూర్యుడు సీఎం రేవంత్ రెడ్డే. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు బీసీల చుట్టూ తిరుగుతున్నాయి. ఇందుకు కారణం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అన్నది సుస్పష్టం. సీఎం రేవంత్‌ను బీసీ కేంద్రీకృత విధాన రూపకర్త అని కూడా అభివర్ణించవచ్చు.

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే బీసీ సర్వే చేపట్టి దాన్ని బహిర్గతం చేసిన ఘనత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇంకా చెప్పాలంటే సీఎం రేవంత్ రెడ్డిదే. అందుకే బలహీనవర్గాల సమాజం, బీసీ బిడ్డలంతా సీఎం రేవంత్‌ను మనకాలపు సాహూ మహారాజ్ అని పిలిస్తే సముచితమని సంపూర్ణంగా భావిస్తున్నా. అందుకే నేను అదే పేరు పెట్టి ఆయన్ను పిలవాలని ఒక బీసీ బిడ్డగా ఆశిస్తున్నా. ఇదే విషయాన్ని మన బీసీ సమాజానికి తెలియజేస్తున్నా. తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాలకు 2025 మార్చి నెలంతా స్వాతంత్ర్య మాసం అని చెప్పవచ్చు. రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతున్న బీసీలకు సరైన న్యాయం చేయాలని నడుం బిగించింది. కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్' ప్రకటించి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీల అమలుకు తీవ్రంగా కృషి చేస్తున్నది. రానున్న రోజుల్లో మరింత న్యాయం జరిగే అవకాశమూ ఉన్నది.

**స్వాతంత్ర్య భారతంలో కులగణన చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయింది. కులగణన సర్వేకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు రూ.160 కోట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన విషయం విదితమే. అధికారికంగా 2024 ఫిబ్రవరి 4వ తేదీన సర్వే ప్రక్రియ ప్రారంభించి 2025 ఫిబ్రవరి 4వ తేదీని పూర్తి చేసింది. క్షేత్రస్థాయిలో 2024 నవంబర్ 6వ తేదీన సర్వే మొదలుపెట్టి 2024 డిసెంబర్ 25తో పూర్తి చేసింది. మొత్తంగా 3.70 కోట్ల జనాభా గల తెలంగాణలో 3.54 కోట్ల మంది నుంచి శాస్త్రీయ పద్ధతిలో సమాచారం సేకరించింది. సర్వేలో ఎలాంటి గందరగోళం లేకుండా ఒక్కో యూనిట్ 150 ఇళ్లను తీసుకొని ముందుకు వెళ్ళింది. ఇందుకు 1.03 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా శ్రమించారు. వీరికి అదనంగా 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు కూడా పని చేయడంతో అందరి కృషితో ఈ సర్వే జరిగింది. తెలంగాణ ప్రజలకిచ్చిన వాగ్దానాలపై ఏమాత్రం వెనక్కి వెళ్లని కాంగ్రెస్ ఒక్కో హామీని పూర్తి చేస్తుండడం సంతోషకరం.**

ఇటీవల సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్ ఒకటి యావత్ తెలంగాణ రాజకీయ యవనికను కుదిపేసింది. ఈ రాష్ట్రానికి నేను ఆఖరి రెడ్డి సీఎంను అయితే కావొచ్చు.. కానీ, మా పార్టీని నమ్ముకొని ఓటేసిన బీసీ సోదరులకు దీర్ఘకాలికంగా జరుగుతున్న అన్యాయాన్ని మాత్రం ఆపేది లేదని చెప్పడమంటే చాలా సాహసోపేతమైన చర్యగా చెప్పవచ్చు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత, అంతకు ముందు ఈ తెలుగు నేల మీద ఎంతో మంది రెడ్డి లీడర్లు సీఎంలు అయ్యారు. కానీ, బీసీల అభ్యున్నతిపై ఏ రెడ్డి సీఎంకు కూడా లేని చిత్తశుద్ధి రేవంత్ రెడ్డి ప్రదర్శించడం చాలా గొప్ప విషయం. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఎన్నో రోజులు తీవ్రంగా శ్రమించి సర్వేను విజయవంతం చేసిన విషయం మన అందరికీ తెలిసిందే. ఆ సర్వే నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా చెప్పాలంటే, రాష్ట్రంలో ఈ రోజును సామాజిక స్వాతంత్ర్య దినోత్సవంగా భావించాలి. ఇతర రాష్ట్రాలకు ఇదొక దిక్సూచిగా చెప్పవచ్చు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి తీర్మానాలు చేసింది. దీనితో దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బలమైన విజ్ఞప్తిని చేసినట్లైంది.

అయితే, ఈ హామీలన్నీ నేరవేరుతుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు తమ రాజకీయ ఉనికి కోల్పోతామనే భయంతో వణికిపోతున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేపై విష ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వం చేసిన బీసీ సర్వేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తున్నాయి. 95 శాతంపైగా సర్వే పూర్తయ్యిందని ప్రభుత్వం లెక్కలతో సహా ప్రకటిస్తున్నా సర్వేను అసంపూర్తిగా ముగించారని విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనం. దేశంలో గతంలో ప్రతి పదేళ్లకు జనాభా లెక్కల్ని సేకరించేవారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక జనాభా లెక్కలకు బ్రేక్ పడింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కూడా అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం జనాభా లెక్కలను గణించడం ఆపలేదు. మరి మన మోడీ ప్రభుత్వం ఎందుకు ఆపిందో బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పడం లేదు. బీజేపీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జనాభా లెక్కలు నిర్వహించి.. అధికారికంగా బీసీ గణన చేపట్టాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదో చెప్పాలి. జనాభా లెక్కలు చేపట్టాలని, అందులో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని కాంగ్రెస్ పార్లమెంట్ వేదికగా ఎన్ని విన్నపాలు చేసినా సామాజిక న్యాయం పట్టని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. దేశంలో కులగణనపై బీజేపీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో స్పష్టం చేయనంతవరకు ఆ పార్టీకి కాంగ్రెస్‌పై వ్యాఖ్యలు చేసే అర్హతే లేదన్నది సుస్పష్టం. ఇక ఎన్నో పోరాటాలు, మరెన్నో బలిదానాల తర్వాత దేశంలో 28వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, ఆయన ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే 2015లోనే కేవలం ఒకటే రోజు హడావుడి సర్వే చేస్తూ నాటకాలు చేసింది. ఏదో వేరే రాజ్యంతో యుద్ధం చేస్తున్నట్టు ఆగమేఘాల మీద సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. మరి ఆ లెక్కలను అధికారికంగా కేసీఆర్ ప్రభుత్వం బయటపెట్టలేదు. తమ రాజకీయ స్వార్థానికి ఆ సర్వే నివేదికను ఉపయోగించుకున్న బీఆర్ఎస్ అగ్రనేతలు... ఇప్పుడు తప్పుడు లెక్కలతో సోషల్ మీడియాలో సమగ్ర కుటుంబ సర్వే నివేదిక అంటూ సోషల్ మీడియాలో దొంగ ప్రచారాలు చేయడం వారి కపట రాజకీయ వైఖరికి నిలువుటద్దం. ఇక ఇంకో కీలక విషయం కూడా మన ఈ సందర్భంగా చర్చ చేసుకోవాలి. గతంలో స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా. ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం టికెట్లు బీసీలకు ఇస్తామన్నా ప్రశ్నించడంలో గానీ... విమర్శించడంలో గానీ ఏమాత్రమైనా సిగ్గుశరం ఉందా అని బీసీ సమాజం నిలదీస్తున్నది. వారిని రాజకీయంగా నిలువరించే రోజులు కూడా తొందరలోనే ఉన్నాయని గుర్తెరగాలి.




మిద్దె శ్రీనివాస్
కోఆర్డినేటర్, టీపీసీసీ


# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు

- ఉగాదికి ముందే ప్రభుత్వం గుడ్ న్యూస్
- 2 శాతం పెంచుతూ నిర్ణయం
- ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీకి ప్రోత్సాహకాలు
- ఖరీఫ్ ఎరువుల సబ్సిడీకి రూ.37,216 కోట్లు
- కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయాలు



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. డియర్‌నెస్ అలవెన్సును 2 శాతం మేర పెంచుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. జనవరి 1 నుంచి పెరిగిన డీఏ వర్తిస్తుందని తెలిపారు. డీఏ సవరణ తర్వాత డీఏ మొత్తం బేసిక్ శాలరీలో 53 శాతం నుంచి 55 శాతానికి పెరగనుంది. దీంతో ఆ మేర ఉద్యోగుల వేతనం పెరగనుంది. డీఏ పెంపుతో 48.66 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. చివరగా గతేడాది జులైలో డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు.అలాగే నాన్ సెమీ కండక్టర్ ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీని కేంద్రం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం కిందకు తీసుకొచ్చింది. ఇందుకోసం ఆరేళ్లకు గాను రూ.22,919 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల సుమారు రూ.59,350 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. దీంతో పాటు ప్రత్యక్షంగా 91 వేల మందికి, పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి (ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు) పొటాష్, పాస్ఫేట్ ఫెర్టిలైజర్లకు రూ.37,216 కోట్లు సబ్సిడీ కింద చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# రెస్టారంట్లలో సర్వీస్ ఛార్జీలు..

- ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** హోటళ్లు, రెస్టారంట్లు ఆహార బిల్లులలో సర్వీస్ ఛార్జీలను కలిపి వసూలు చేస్తుండడంపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వీస్ ఛార్జీలను వినియోగదారులు కచ్చితంగా చెల్లించేలా బిల్లులో వాటిని కలిపి ఇవ్వడం వారి హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. రకరకాల పేర్లతో ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమైన వ్యాపార విధానాలతో సమానమని మండిపడింది. సర్వీస్ ఛార్జీలు చెల్లించాలా.. వద్దా..? అనే విషయాన్ని కస్టమర్ల విచక్షణకే వదిలేయాలని సూచించింది.ఈ విధంగా వినియోగదారులపై అదనపు ఛార్జీలను విధించే రెస్టారంట్లపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థకు సూచించింది. హోటళ్లు బిల్లులలో సర్వీస్ ఛార్జీలు వసూలు చేయడాన్ని నిషేధిస్తూ వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ గతంలో చేసిన మార్గదర్శకాలను సవాలు చేస్తూ పలు రెస్టారంట్ సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. కొన్ని రకాల హోటళ్లు, రెస్టారంట్లలో వసూలు చేస్తున్న సర్వీస్ ఛార్జీలు.. పన్నుల కిందికి రావని కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రకటించింది. వీటిని సేవా పన్నుగా పరిగణించడం పొరపాటేనని తెలిపింది. వాటి చెల్లింపులను వినియోగదారుడి అంగీకారానికే వదిలేస్తున్నట్లు అన్ని హోటళ్లలో బోర్డు ప్రదర్శించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం బిల్లులో సేవా రుసుము కాలమ్‌ను ఖాళీగా వదిలేయాలి. అయినప్పటికీ హోటళ్లు కస్టమర్లపై ఇష్టారాజ్యంగా సర్వీస్ ఛార్జీలు విధిస్తున్నాయి.



# కుప్పకూలిన భవనం.. తాపీ మేస్త్రీ ఉపేందర్ మృతదేహం లభ్యం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** భద్రాచలం పట్టణం పోతులవారి వీధిలో ఐదు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మరో మృతదేహం లభ్యమైంది. శిథిలాల కింద చిక్కుకుపోయిన తాపీ మేస్త్రీ పడిశాల ఉపేందర్ మృతదేహాన్ని గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత సహాయక బృందాలు బయటకు తీశాయి. బుధవారం అర్ధరాత్రి తాపీ కార్మికుడు చల్లా కామేశ్వరరావును శిథిలాల నుంచి బయటకు తీసి ఏరియా ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందిన విషయం తెలిసిందే. ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక, సింగరేణి బృందాలు శిథిలాల తొలగింపు పనుల్లో పాల్గొన్నాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily



# భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి




**విశాలభారతి, ఎల్కతుర్తి:**

జై బాపు జై భీమ్ జై సంవిదన్ ఎల్కతుర్తి మండల సన్నాక సమావేశంలో సభ అధ్యక్షత వహించిన ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ పార్టీ,నాయకులు రాజకీయాలు చేస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్ లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్లమెంటు, బయట బీజేపి రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడుతుందని దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు దేశంలో రాజ్యాంగాన్ని నాటి నుండి నేటి వరకు పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తో పాటు పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ డైరెక్టర్ ముప్పు మహేందర్ కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి బాపూరావు,అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, శ్రీను, రవీందర్, భాస్కర్, రమేష్, మండ సుమన్ గౌడ్ వీణవంక రమేష్, శ్రీధర్ రావు యూత్ నాయకులు, భీమ్, వినయ్, నితిన్, ప్రదీప్, సందీప్, బలరాం తదితరులు పాల్గొన్నారు,,

# ఏఐకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఊట్కూరు రాములు

**విశాలభారతి, ఎల్కతుర్తి**



నిజామబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలు మూడు రోజులపాటు జరిగాయి.హన్మకొండ జిల్లాకు చెందిన.. ఎల్కతుర్తి..మండలం గోపాల్పూర్ గ్రామ నివాసి... జిల్లా రైతు సంఘంలో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికవ్వడం ఎంతో ఆనందమని ఈ ప్రాంతంలో ఈ జిల్లాలో రైతు సమస్యలపై పరిష్కారం దిశగా తన వంతు పాత్ర పోషిస్తానాని పేర్కొన్నారు

# నేను మలయాళం నేర్చుకుంటున్నా

- ప్రియాంక గాంధీ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**



తాను మలయాళం నేర్చుకుంటున్నానని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పేర్కొన్నారు. వయనాడ్ ఎన్నికల ప్రచారం సమయంలో మాజీ సీఎం ఏకే ఆంటోనీ తనకు ఓ సూచన చేశారని అన్నారు. వయనాడ్ ప్రజలకు దగ్గరవ్వాలన్నా.. వారి కష్టాలు తెలుసుకోవాలన్నా.. అక్కడి ప్రజల మాతృభాష నేర్చుకోవాలని ఆయన చెప్పారన్నారు. నాటి నుంచి ఓ టీచర్‌ను పెట్టుకొని మరీ తాను మలయాళం నేర్చుకుంటున్నాని.. ప్రస్తుతం కొంత వరకు మాట్లాడగలుగుతున్నానని తెలిపారు.

యనాడ్‌లోని వడక్కనాడ్ ప్రాంతంలోని గిరిజన స్థావరంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. తన నానమ్మ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీకి గిరిజన సమాజం పట్ల ఎంతో గౌరవం ఉండేదని గుర్తు చేసుకున్నారు. గిరిజనలు పాటించే సామరస్య జీవన విధానం, అడవికి ఇచ్చే గౌరవం గురించి ఆమె తరచూ తమకు చెప్పేవారన్నారు. గిరిజనులను కలిసినప్పుడు వారు ఏదైనా బహుమతి ఇస్తే.. దాన్ని ఎంతో జాగ్రత్తగా ఆమె దాచుకునే వారని చెప్పారు. ప్రస్తుతం మ్యూజియంగా ఉన్న ఆమె ఇంటిని సందర్శిస్తే నేటికీ అటువంటి ఎన్నో వస్తువులను అక్కడ చూడొచ్చని పేర్కొన్నారు. వయనాడ్ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్డు సమస్యలను పరిష్కరించడానికి నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని ప్రియాంక అన్నారు. ఈ సమస్యలపై మరోసారి సంబంధిత మంత్రులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2024 డిసెంబర్‌లో లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో వయనాడ్ నుంచి ఆమె భారీ మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే.

# అమీన్‌పూర్‌లో విషాదం.. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారుల అనుమానాస్పద మృతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద రీతిలో ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. తల్లి తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది.స్థానిక సీఐ నరేశ్ కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయి కృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8) తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రాజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రాజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ఆర్మూర్ ,విశాలభారతి.**



నందిపేట్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. భోజనం అందుతున్న తీరును విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంట విద్యాశాఖ అధికారి ఆవాదూత గంగాధర్ ఉన్నారు.

# నిబంధనలు అతిక్రమించే కేసులు తప్పవు

- మద్యం మత్తులో వాహనాలు తోలడం అత్యంత ప్రమాదకరం.
- రోడ్డు ప్రమాదాల నివారణకోసమే జరిమానా.
- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది పని చేయాలి.
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.





**సూర్యాపేట, విశాలభారతి:**

పోలీసు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు సమయంలో పోలీసు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రతా సామాగ్రి ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠీ (బ్యాటెన్), రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం మొదలగు సామాగ్రిని శుక్రవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నరసింహ ఐపిఎస్ సిబ్బందికి అందించారు. వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీసు సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమ నిభందనలు ఉల్లంఘించే వానదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. పోలీసు జరిమానాలు విధించేది ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని కేవలం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమే అని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ సేఫ్టీ సామాగ్రి అందించిన కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్ ఐ లు ట్రాఫిక్ ఎస్ ఐ సాయి రామ్, బాలునాయక్, మహేశ్వర్, ఐటీ కోర్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, చివ్వెంల, సూర్యాపేట టౌన్ సిబ్బంది ఉన్నారు.

**హోంగార్డ్ సిబ్బందికి ఆర్థిక చేయూత**

జిల్లా హోంగార్డ్ ఆర్గనైజేషన్ నందు పనిచేస్తూ అనారోగ్య కారణంగా వైద్య ఖర్చులు పెట్టుకున్న హోంగార్డ్ సిబ్బంది కుటుంబాలకు సిబ్బంది సంక్షేమంలో భాగంగా మెడికల్ రియంబర్స్మెంట్ ఇచ్చి ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఇద్దరు హోంగార్డ్ సిబ్బందికి మెడికల్ రీయంబర్స్మెంట్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, ఆర్ఐ నారాయణరాజు, నరసింహ, ఆర్ఎస్ఐలు అశోక్, రాజశేఖర్, సాయిరాం ఉన్నారు

# మయన్మార్, బ్యాంకాక్‌లలో భారీ భూకంపం



కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 7.3గా నమోదైంది. అటు భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది.

భూకంపం ధాటికి వందలాది మంది మృతి చెంది ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. మయన్మార్‌లో ఇప్పటివరకు 50 మంది మృతిచెందినట్లు స్థానిక మీడియా పేర్కొంది. అనేకమంది గాయపడినట్లు పేర్కొంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు, బ్యాంకాక్‌లో ఓ భవనం కూలిపోవడంతో ఇద్దరు మృతిచెందగా.. ఏడుగురిని కాపాడినట్లు ఎమర్జెన్సీ రెస్పాండర్ మీడియాకు తెలిపారు. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్యాంకాక్ లో ప్రకంపనలు సంభవించాయి. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు.

**శిథిలాల కింద వందలాది మంది..?**

ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. పలు భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, వందలాది మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. బ్యాంకాక్‌లో మెట్రో, రైలు సేవలను నిలిపివేశారు.

**ఇది మామూలు భూకంపం కాదన్న అమెరికా..**

మయన్మార్ కేంద్రంగా సంభవించిన శక్తివంతమైన భూకంపం పట్ల అమెరికా నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూకంపం తీవ్రత, దాని ప్రభావం రెండేళ్ల క్రితం టర్కీ, సిరియాలో సంభవించిన భూకంపం మాదిరిగానే ఉండవచ్చని వారు అంచనా వేశారు. అధిక జనసాంద్రత కలిగిన మయన్మార్, థాయ్‌లాండ్ ప్రాంతాలలో సంభవించిన ఈ విపత్తును 'రెడ్ ఈవెంట్'గా పరిగణిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే ఆరు భూకంపాలు సంభవించాయి, వీటిలో అత్యంత తీవ్రమైనది 7.7గా, అత్యల్పమైనది 4.3గా నమోదయ్యాయి. దీనిపై అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్ జీఎస్) సంస్థ స్పందించింది. ఈ భూకంపంలో భారీ ప్రాణ నష్టం నమోదు అయ్యే అవకాశాలున్నాయని తెలిపింది. టర్కీ, సిరియాలో రెండేళ్ల కిందట 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా 53 వేల మందికి పైగా మరణించారని వెల్లడించింది. ఇవాళ సంభవించిన భూకంపం 7.7 తీవ్రత కలిగి ఉన్నందున, జన నష్టం కూడా ఆ స్థాయిలోనే ఉండే అవకాశం ఉందని యూఎస్ జీఎస్ తెలిపింది. భూకంప కేంద్రం కేవలం 10 కిలోమీటర్ల లోతులో ఉండటం వల్ల దాని తీవ్రత ఎక్కువగా ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే విభాగం పేర్కొంది.

**భారత్‌లోనూ ప్రకంపనలు..**

ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

## తృటిలో తప్పించుకున్న రామగుండం ఎమ్మెల్యే

**కాంగ్రెస్ పార్టీకి చెందిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు బ్యాంకాక్‌లో భూకంపం నుంచి తృటిలో ప్రాణాపాయం తప్పింది. రాజ్‌ఠాకూర్ కుటుంబంతో సహా బ్యాంకాక్ పర్యటనకు వెళ్లారు. రాజ్ ఠాకూర్, ఆయన భార్య, కూతురు, అల్లుడు అందరూ బ్యాంకాక్‌లో ఉండగా భూకంపం సంభవించింది. వారు ఉంటున్న హోటల్ కూడా కూలిపోయింది. అయితే అదృష్టవశాత్తు అంతకు కొద్ది నిమిషాల ముందే రాజ్‌ఠాకూర్ కుటుంబ సభ్యులు హోటల్ నుంచి బయటకు వెళ్లారు. దీంతో రాజ్ ఠాకూర్ కుటుంబం మొత్తం ప్రాణాలతో బయటపడింది. ప్రస్తుతం వారందరూ సురక్షిత ప్రాంతంలో ఉన్నారు.**





vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సబ్సిడీపై వ్యవసాయ యాంత్రిక పరికరాలు



నూతనకల్, విశాలభారతి:

మండలంలోని మహిళా రైతు లకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రిక పరికరాలను అందజేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏవో మురళి తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రిక పరికరాలు అయినా ట్రాక్టర్ పనిముట్లు ,రోటవేటర్ *విత్తనాలను విత్తి పరికరం, పవర్ ఆపరేటర్స్ స్పేర్స్, అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళా రైతుల సద్విని యం చేసుకోవాలని వారు తెలియజేశారు.



## గీతంలో విజయవంతంగా ముగిసిన జాతీయ కార్యశాల

- ఎంతో నేర్చుకున్నామన్న దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు



పటాన్ చెరు,విశాలభారతి

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి 28 వరకు 'పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్సరే విక్షేపం' (ఎక్స్‌రే డిఫ్రాక్షన్ ఫర్ స్ట్రక్చరల్ అనాలిసిస్ ఆఫ్ మెటీరియల్స్) అనే అంశంపై మూడు రోజుల జాతీయ వర్క్ షాపును విజయ వంతంగా నిర్వహించింది. దీని ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించి, దేశం నలుమూలల నుంచి తరలివచ్చి, ఇందులో పాల్గొన్న ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యశాల ఎక్స్‌రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతుల యొక్క లోతైన అన్వేషణను అందించింది. నిపుణుల ఉపన్యాసాలతో పాటు ఆచరణాత్మక శిక్షణ జతకలిసి, ఇందులో పాల్గొన్న వారికి నిర్మాణాత్మక విశ్లేషణలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసింది. ఐఐటీ హైదరాబాదులోని మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫసర్ రంజిత్ రామదురై ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త, శిక్షకుడిగా వ్యవహరించారు. ఎక్స్‌రే డిఫ్రాక్షన్, డిఫ్రాక్టోమీటర్ జ్యామితి, అధునాతన పీక్ విశ్లేషణ పద్ధతుల యొక్క ప్రాథమిక సూత్రాలను ఆయా ప్రతినిధులు తెలుసుకున్నారు. దీనికి అదనంగా, ఎక్స్ఆర్డీ డేటాను వివరించడానికి అవసరమైన స్ట్రక్చరల్ రిఫైన్మెంట్ టూల్స్, సాఫ్ట్ వేర్‌లపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ఈ మూడు రోజుల నిర్విరామ కార్యక్రమంలో ప్రతినిధులందరినీ ఉత్సాహంగా ఉంచడమే గాక, ఎంతో విలువైన సమాచారాన్ని, బోధనానుభవాన్ని అలుపెరగకుండా పంచిన ప్రొఫెసర్ రంజిత్ రామదురైని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా దుశ్శాలువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. నిర్మాణాత్మక, ప్రభావవంతమైన అభ్యాస అనుభవాన్ని అందించిన ఈ కార్యశాలను భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.విజయానందిని, డాక్టర్ సయాన్ చౌదని సమన్వయం చేయశారు. ఈ మూడు రోజుల కార్యశాలలో దేశవ్యాప్తంగా పలువురు పరిశోధకులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఎక్స్‌రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతులలో శిక్షణ పట్ల వారు తమ సంతృప్తిని వ్యక్తం శారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో విద్యా, పరిశోధన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

గరిడేపల్లి, విశాలభారతి:



ఈనెల 30న హుజూర్నగర్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అన్ని రంగాల వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కటకం రమేష్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ  అభివృద్ధి ప్రధాన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫర శాఖ మాత్యులు  ఉత్తంకుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబంలోని రేషన్ కార్డుదారులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి  మొట్టమొదటిసారిగా హుజూర్నగర్ నియోజకవర్గానికి ముఖ్యఅతిథిగా ఉగాది పర్వదినాన ఆదివారం సాయంత్రం విచ్చేయుచున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికేందుకు లక్షలాది ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక ఘట్టాన్ని సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.



## ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని

దేవరుప్పుల, విశాలభారతి:

పాలకుర్తి నియోజక వర్గం, దేవరుప్పుల మండలం, లకావత్ తండా,కొడకండ్ల మండలం,నీలిబండ తండా గ్రామపంచాయతీలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇందిరమ్మ గృహాలను పైలట్ గ్రామంలో మంజూరు చేయడం పట్ల ప్రభుత్వం పనితీరుకు అభివృద్ధికి మరో రూపమని,పైలెట్ గ్రామంలో నీలిబండ తండా గ్రామ పంచాయతీని ఎంపిక చేసి మొదటి విడతలో 46 మంది లబ్ధిదారులను గుర్తించి లబ్ధిదారుల అందరికీ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం త్వరితగతిన ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ సభ్యుడు డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్,మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, యూత్ అధ్యక్షులు వెంకన్న,యాకేశ్,మండల నాయకులు అందె యాకయ్య,డైరెక్టర్లు,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# అమీన్ పూర్ లో విషాదం

- నిద్రలోనే ముగ్గురు పిల్లల కన్నుమూత
- పోస్ట్‌మార్టం రిపోర్ట్ కీలకం
- అన్ని కోణాల్లో విచారణ చేపట్టాం
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

పటాన్ చెరు,విశాలభారతి

బతుకు దేరువు కోసం ఆ దంపతుల వలస వచ్చారు. ముగ్గురు పిల్లలతో అప్పటిదాకా సంతోషంగానే జీవించారు. ఏం జరిగిందో తెలియదు. అభం శుభం తెలియని ఆ బిడ్డలు విషం కలిపిన అన్నం తిని నిద్రలోనే తుది శ్వాస విడిచారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నాట్లు స్థానిక సీఐ నరేష్ చెప్పారు. ప్రస్తుతానికి తండ్రిని అదుపులోకి తీసుకున్నామని, పిల్లల తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. కాగా చిన్నారుల మృతి వెనక కారణం తెలుసుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ ఘటన అనేక అనుమానాలకు తావిస్తోంది. భర్త చెన్నయ్యే.. భార్య, పిల్లలను మట్టుబెట్టడానికి ప్లాన్ చేశాడా, చెన్నయ్యతో కలిసి జీవించలేక పిల్లలను చంపి తాను చనిపోవాలని రజిత భావించిందా, ఫుడ్ పాయిజన్ కారణంగా పిల్లలు మరణించారా, పిల్లలను చంపి, తాను చనిపోవాలని రజిత భావించి ఉంటే అందుకు కారణం ఏంటి.. చెన్నయ్యే హత్యకు ప్లాన్ చేసి ఉంటే.. అలా ఎందుకు చేయాలనుకున్నాడు, ఇలా మరెన్నో అనుమానాలు ఈ ఘటన చుట్టూ వినిపిస్తున్నాయి. సీఐ నరేష్ చెప్పిన వివరాల పరకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, అతని భార్య రజిత నివాసముంటున్నారు. వారికి ముగ్గురు పిల్లలు సాయికృష్ణ(12), మధుప్రియ(10), గౌతమ్(8) ఉన్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబమంతా కలిసి భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పుతో భోజనం చేశాడు. రజిత, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య తన పనికి వెళ్లాడు. రాత్రి 11భోజనం తర్వాత చెన్నయ్య తన పనికి వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి వచ్చాడు. అప్పటికే పిల్లలు నిద్రిస్తున్నారు. రజిత.. చెన్నయ్య కోసం మేల్కొని ఉంది. కాగా శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి వచ్చి ఇబ్బంది పడుతుండటంతో చెన్నయ్య ఆమెను హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించాడు. ఆమె అక్కడ చికిత్స పొందుతుండగా ఇంటికి వచ్చిన చెన్నయ్య పిల్లలను పరిశీలించగా వారు మరణించినట్లు గుర్తించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ మేరకు సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రధాన అనుమానితుడిగా చెన్నయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే అతను తన భార్యపై అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. పెరుగన్నంలో విషం కలుపి పిల్లలకు పెట్టి, తాను తిని ఆత్మహత్యకు తన భార్య పాల్పడి ఉంటుందని చెన్నయ్య అనుమానిస్తున్నాడు. దీంతో ఆ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తును ముందుకు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా చెన్నయ్య, ఆయన కుటుంబం గురించి స్థానికంగా ఆరా తీస్తున్నారు. ఉపాది కోసం కొంతకాలంగా చెన్నయ్య, ఆయన కుటుంబం అమీన్‌పూర్‌లోనే ఉంటున్నట్లు స్థానికలు చెప్పారు. అంతేకాకుండా చెన్నయ్య, రజిత మధ్య ఎటువంటి విభేదాలు లేవని స్థానికులు చెప్తున్నారు. చెన్నయ్యకు రజిత రెండవ భార్య అని, ముగ్గురు పిల్లలు కూడా వారి సంతానమేనని స్థానికులు చెప్పారు. ఏం జరిగింది అనేది ఇంకా పూర్తిగా తెలియలేదు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ వస్తే పిల్లల మరణానికి కారణం ఏంటి అనే అంశంపై స్పష్టత వస్తుంది. రజిత, చెన్నయ్యలను ఇంకా పూర్తిస్థాయిలో విచారించలేదు.




ఏ విషయం ఇప్పుడే చెప్పలేం. ఈ కేసులో పోస్ట్‌మార్టం రిపోర్ట్ కీలకంగా మారనుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అదే విధంగా పెరుగు ప్యాకెట్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రజిత ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి మార్కెట్ నుంచి పెరుగు ప్యాకెట్ తెచ్చుకున్నారు. దాంతోనే పిల్లలు, తాను భోజనం చేశామని తెలిపిందని, పిల్లలకు ఏమైన విషయం కూడా ఆమెకు ఇంకా తెలియదని పోలీసులు తెలిపారు. పిల్లలను చూడాలని రజిత అడుగుతుందని, కానీ తాము ఇంకా ఏ విషయం చెప్పలేదని పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఈ విషయం తెలియడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో చర్చనీయాంశంగా మారింది.



## పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

దేవరుప్పల, విశాలభారతి:

రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈరోజు దేవరుప్పుల మండలం, కామారెడ్డిగూడెం గ్రామంలో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి గారికి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పాలకుర్తి నియోజకవర్గంలో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరులని,ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని,ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడలేదని,పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని,పంటలు ఎండిపోయిన తరువాత నీళ్ళు విడుదల చేయడం సిగ్గు చేటని,రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులుభాగాల నవీన్ రెడ్డి, పల్లె కుమార్, పులిగిల్ల ఉపేందర్, ధరావత్ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, మండల నర్సింహాచారి, నూకల నవీన్,బసవ భాస్కర్, అయిలయ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్ లు వస్తే హక్కులు లేని కార్మిక వర్గంగా మిగులుతుంది

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు
- సువెన్ ఫార్మా పరిశ్రమలో సీఐటీయూ ఎర్ర జెండా
- కార్మికుల సమస్యలు సీఐటీయూ ద్వారానే పరిష్కారం
- మే 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

పటాన్ చెరు,విశాలభారతి

లేబర్ కోడులు అమలులోకి వస్తే కార్మిక వర్గం, హక్కులు లేని కార్మికవర్గంగా మిగిలిపోతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల సువెన్ ఫార్మా పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ ఏర్పాటైన సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో చుక్కా రాములు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలన్నీ సీఐటీయూ తోనే సాధ్యమని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మే 20వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వము కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని కార్మికుల సమస్యలను రోజురోజుకు తీవ్రమవుతున్నాయన్నారు. లేబర్ కోడులు అమలులోకి వస్తే కార్మిక వర్గం హక్కులు లేని కార్మిక వర్గంగా మిగులుతుందని చెప్పారు. కార్మికుల శ్రమ దోపిడీ మరింత తీవ్రతరం అవుతుందని, కట్టు బానిసలుగా కార్మికులు మారతారన్నారు. మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సువెన్ ఫార్మా కార్మిక సంఘం అధ్యక్షులు కే.రాజయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, జనరల్ సెక్రెటరీ బిఎస్ రాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యూనియన్ నాయకులు వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాసు, చంద్రకాంత్, తలారి శ్రీనివాస్, సోమన్న, ఏడుకొండలు, శంకర్, రాజు, నాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మాదకద్రవ్యాలను తరిమికొడదాం

**గరిడేపల్లి, విశాలభారతి:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్నగర్ కు చెందిన ఎన్ ఎస్ఎస్ విభాగం I స్పెషల్ క్యాంప్ లో భాగంగా ఆరవ రోజు (28/03/2025) నాడు రాయిని గూడెం గ్రామంలో వీధి వీధి తిరుగుతూ "తరిమికొడదాం మాదకద్రవ్యాల వినియోగాన్ని తరిమికొడదాం" విద్యార్థి మేలుకో మాదకద్రవ్యాల వినియోగం మానుకో, మద్యపానం మానుకో ఆరోగ్యాన్ని కాపాడుకో" అనే నినాదాలతో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన ర్యాలీని ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ I నాగార్జున, ఎన్ ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



## రైతులకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ సర్కార్

- మాసాబ్‌చెరువు వ్యవహారంపై అసెంబ్లీలో లేవనెత్తా
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్, విశాలభారతి:**

రైతు సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఈ క్రమంలో సహకార సంఘాలు కర్షకులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లోని రైతు సేవా సహకార సంఘం కేంద్ర కార్యాలయంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన 52వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక చర్యలు చేపడుతోందన్నారు. మాసాబ్‌చెరువు వ్యవహారంపై అసెంబ్లీలో లేవనెత్తగానే హైడ్రా అధికారులు హుటాహుటిన చెరువులో వేసిన రోడ్డును తొలగిస్తున్నారని అన్నారు. అలాగే కోహెడలో త్వరలోనే ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రాబోతోందని అన్నారు. సుమారు రూ.4వేల కోట్లతో మార్కెట్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై పవర్‌వీడర్లు మినీ ట్రాక్టర్లు, టార్పాలిన్లు, నూర్పిడి యంత్రాలను ఇచ్చేందుకు డీసీసీబీలో చర్చిస్తామని తెలిపారు. ధాన్యం ఆరబోసుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేసుకునే రైతులకు సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, శీలం లక్ష్మమ్మ, చెక్క లక్ష్మమ్మ, చాపల యాదగిరి, సామ సంజీవరెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, కుతాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, బీజేపీ నాయకులు కందాడ బలదేవరెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, బ్యాంకు సీఈవో వై.రాందాస్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే

**నేరేడుచర్ల, విశాలభారతి:**

రంజాన్ పర్వదినం సందర్భంగా నేరేడుచర్ల లోని ఎ1 ఫంక్షన్ హాల్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, జితేందర్ రెడ్డి, పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, భూక్య గోపాల్ నాయక్, గరిడేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, నేరేడుచర్ల తాసిల్దార్ ఎస్ సైదులు, పాలకవీడు తాసిల్దార్ కమలాకర్, గరిడేపల్లి తాసిల్దార్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ముస్లిం పెద్దలు ఇబ్రహీం, భాష, హుస్సేన్, ఎండి ఖాసీం, ఖాదర్ ఖాన్, ఇస్తియాక్, ఎండి కలీం, తదితరులు పాల్గొన్నారు.



## జనంలోకి చేరుకున్న నాగదేవత

- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం

**పినపాక, విశాలభారతి:**

పినపాక మండలం జానంపేట గ్రామ ఊరి చివర ప్రధాన రహదారి పక్కన వెలసిన శ్రీ నాగులమ్మ జాతర మూడు రోజులుగా ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది. గురువారం నాడు గుట్ట నుండి నాగదేవత గుడికి వచ్చే కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నాగదేవతను గోదావరి పుణ్యస్నానం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగాయి. అర్ధరాత్రి నాగదేవత కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా భక్తుల నడుమ జరిగింది. కళ్యాణం అనంతరం అమ్మవారు అగ్నిగుండంలో నడిచే కార్యక్రమం నిర్వహించారు. అనేక గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనం తల్లి దీవెనలు తీసుకున్నారు. శు క్రవారం భక్తులు మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని దేవరపాల కామిశెట్టి జనార్ధన్ తెలిపారు. శనివారం శ్రీ నాగదేవత గుడి నుండి గుట్టకు వెళ్లే కార్యక్రమం తో జాతర ముగుస్తుంది.

## మున్నూరు కాపు కులస్తులు జీవితకాల సభ్యత నమోదు చేసుకోవాలి

- చేపూరి వెంకటేశ్వరరావు

**సికింద్రాబాద్,విశాలభారతి:**

మున్నూరు కాపు సోదరులంతా జీవితకాల సభ్యత్వ నమోదును చేసుకోవాలని సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చేపూరి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీవిత కాల సభ్యత్వం చేపట్టామన్నారు. అందులో భాగంగా తమ పరిధిలో ఉన్న మున్నూరు కాపు సోదరులంతా జీవితకాల సభ్యత నమోదు చేసుకోవాలని అధ్యక్షుడు చే పూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు జీవిత కాలం సభ్యత్వం తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు సభ్యత్వ నమోదు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. ఇతర వివరాలకు9347569250సంప్రదించాలని కోరారు. గతంలో 500 రూపాయలు ఉన్న సభ్యత నమోదు రుసుము 200 రూపాయలకు రాష్ట్ర కార్యవర్గం తగ్గించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మున్నూరు కాపు కుల సోదరులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.






## లాభాల బాటలో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం

- రుణ పరిమితి 10 నుండి 15 లక్షలు పెంపు

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం లోని బాటసింగారం రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ వారి 56వ సర్వసభ్య సమావేశం శుక్రవారం సమావేశం చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవహారాలను జమ ఖర్చులను మేనేజర్ ఐలేష్ సమావేశంలో చదివి వినిపించారు, ఈ సమావేశంలో రైతు సహకార సంఘం అధ్యక్షులు చేకూరి భరత్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో 324 మంది బకాయిల ఖాతాలను తొలగించడం జరిగిందని తెలిపారు, దీని ద్వారా 8,37, 47,257 రూపాయలను వసూలు చేసి సంఘంలోని ఎన్ పి ఏ ఖాతాలను తగ్గించడం ద్వారా సంఘం ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం జరిగిందని తెలిపారు. సంఘం పాలకవర్గ తీర్మానం ప్రకారం 09. 09 2024న సంఘంలో పేరుకుపోయిన మొండి బకాయిలను యొక్క రుణాలు దాదాపు 142 మంది సభ్యుల యొక్క 7,62,78,983 రూపాయలను జిల్లా సహకార అధికారికి వసూలు చేయుటకై నివేదించడం జరిగిందని తెలిపారు. సహకార సంఘం చట్టం ప్రకారం సెక్షన్ 71 నోటీసులను మొండి బకాయిదారులకు ఇవ్వాలని పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అలాగే గత సమావేశం నుండి ఈరోజు జరిగిన సమావేశం వరకు సభ్యుల వాటాదనం 8.7% వృద్ధి సాధించామని అదేవిధంగా రైతులకు రుణాలను ఇవ్వడంలో 3.38% వృద్ధి సాధించామని తెలియజేశారు, ఒక సంవత్సర కాలంలోనే సభ్యులకు 17,30,40,000 రూపాయలు డైరీ లోన్లు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా సభ్యులకు పంట అప్పులు 1,50,46, 050 రూపాయలు రుణాలుగా ఇవ్వడం జరిగిందని అలాగే బంగారంపై 3,68,412,900 రూపాయల రుణాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు,మొత్తం 22,49,27 950 రూపాయలు కొత్త రుణాలను ఇవ్వడం జరిగిందని అన్నారు, తేదీ 0 1. 0 9.2024 నుండి తేదీ 28 0 2 2025 మాసం వరకు మూడు కోట్ల 10 లక్షల నికర లాభం వచ్చిందని తెలియజేశారు, సభ్యుల యొక్క ఆమోదంతో 10 లక్షల రూపాయలు ఉన్న రుణ పరిమితిని 15 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు , నూతనంగా నిర్మించిన గోదామును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు ప్రభుత్వం వచ్చే సమావేశం వరకు అవకాశం ఇస్తే అందరి సమన్వయంతో మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయ, వైస్ చైర్ పర్సన్ నార్ల కొండ మల్లమ్మ జంగయ్య యాదవ్, మాజీ చైర్మన్ పురం యాదగిరి రెడ్డి,డైరెక్టర్లు మొగుళ్ల చిన్నయాదిరెడ్డి,పగిళ్ల బాల్ రెడ్డి, బిజిలి బాలనర్సయ్య, గంటా శ్రీనివాస్ రెడ్డి ఇటికెల మహేందర్ రెడ్డి, కొత్త పల్లి జైపాల్ రెడ్డి, మేకల రాములు యాదవ్, కందడి మహిపాల్ రెడ్డితోపాటు , బాటసింగారం రైతు సేవ సహకార సంఘం సభ్యులు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

- ఎంఈఓ నాగయ్య

**పినపాక, విశాలభారతి:**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని ఎంఈఓ, ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ నాగయ్య అన్నారు. శుక్రవారం ఉదయం బడి ఈడు గల పిల్లల ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉన్నత. విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో పాఠాలను బోధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్నిసౌకర్యాలు కలిగించినట్లు తెలిపారు. పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం ద్వారా మంచి భవిష్యత్తు కలుగుతుందని తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పల, విశాలభారతి:**

కామారెడ్డిగుడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు మహ్మద్ జాకీర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్ఏఇఫ్తార్ విందులో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలు విడిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు ఇనయత్ రసూల్,మహమ్మద్ గనిమియ, జాకీర్, రసూల్, షబ్బీర్, రబ్బానీ, ఖాజా నసీరుద్దీన్, మౌలానా, యూసఫ్ పాషా, జహీర్, ఇస్మాయిల్,యాకూబ్ పాషా,అజిత్ పాషా,రాజ్ మహమ్మద్,రహీమ్ పాషా, హుసేన్, ముస్లిం సోదరులు, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమనర్సయ్య,మహేందర్, ఉమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రక్షించే రాజ్యాంగాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉంది

- అదం సంతోష్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

మనల్ని రక్షించే రాజ్యాంగాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉంది అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ అన్నారు. శుక్రవారం వారాసిగూడ లోని జడ్ ఏమ్ ఫంక్షన్ హాల్ లో..జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. ప్రతి నాయకుడు ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలి, ఈ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి చేరాలి అని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించడానికి సమావేశం నిర్వహిస్తున్నట్టు, రాజ్యాంగాన్ని కాపాడటానికి, పోరాడటానికి ప్రతిజ్ఞ చేయడం తప్పనిసరి అని అదం సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, చక్రధర్, రాజేందర్, నవీన్, శ్రీకాంత్, ఆనంద్, శ్యామ్, రాధ, కల్పన, గీతాంజలి, రజిత, కవిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు



## సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

- గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ లో చేర్చాలని తీర్మానం చేసినా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.
- తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

**విశాలభారతి, ఓయూ:**

తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి కి బంజారా ప్రజా ప్రతినిధులకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ. భారతదేశంలో 12 కోట్లకు పైగా లంబాడి బంజారా ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని గురువారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. దాని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బంజారా ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం బంజారా భాషను బతికించే విధంగా బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల గిరిజన బంజారా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేసి గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్‌రాథోడ్, రాష్ట్రకోఆర్డినేటర్ నందు నాయక్, రాష్ట్ర నాయకులు హనుమంతు నాయక్,సతీష్‌నాయక్, విశ్వనాథ నాయక్, రాజశేఖర్ నాయక్, వంశీ నాయక్, మోహన్ నాయక్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
7
vishalabharathi Telugu Daily






## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై సృజన్ కుమార్

**దేవరుప్పల, విశాలభారతి:**

చలివేంద్రం అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతల సహాయంతో ఏర్పాటు చేయబడిన ఉచిత మంచినీటి కేంద్రం. కొత్త కుండలలో మంచినీటిని నింపడం వలన ఈ నీరు చల్లగా ఉంటుంది.వీటిని ఎక్కువగా రద్దీగా ఉండే కూడలి ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారు.ప్రజలకు ఎక్కువగా దాహం వేసే వేసవి కాలంలో వీటిని ఏర్పాటు చేస్తారు.వివిధ పనుల నిమిత్తం వచ్చే ఇతర గ్రామస్తులకు,ముఖ్యంగా పేదవారికి ఈ చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయి.అందులో భాగంగానే దేవరుప్పుల మండలం,ధరావత్ తండ గ్రామ పరిధిలో మరిపడిగ గ్రామ స్టేజి ప్రాంగణంలో మరిపడిగ గ్రామ యూత్ ఆద్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ పాల్గొని ప్రారంభించి ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గేమా నాయక్,బిఆర్ఎస్ నాయకుడు దేవా నాయక్,యూత్ సభ్యులు సతీష్, అంబదాసు, సోమరాజు, దిలీప్, సురేష్, శోభన్, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్

- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య



**నూతనకల్, విశాలభారతి:**

మండల కేంద్ర గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య తన సొంత ఖర్చులతో శుక్రవారం ఇన్సూరెన్స్ పత్రాలను వారికి అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పారిశుద్ధ్య కార్మిక కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 16 మంది కార్మికులకు మన గ్రోమోర్ ఐసిఐసిఐ ప్రమాద బీమా పథకంలో రెండు లక్షల ప్రమాద బీమా చెల్లించే విధంగా ప్రీమియం కూడా కట్టాననివీరికి సంవత్సరం వరకు రోడ్డు ప్రమాదం, పాముకాటు, విద్యుత్ షాకు పిడుగుపాటు, వంటి నాలుగు విధాల ప్రమాదాలు జరిగినట్లయితే మన గ్రోమోర్ సెంటర్ వారు స్వయంగా వారి కుటుంబ సభ్యులకు భీమా చెల్లించే విధంగా తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పారిశ్చర్య కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన పి గోవర్ధన్ రెడ్డి



**కూకటపల్లి,విశాలభారతి:**

కూకట్పల్లి కోర్ట్ బార్ సోసియేషన్ కు గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పి గోవర్ధన్ రెడ్డి వరుసగా మూడోసారి భారీ మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఏ.సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె భీమయ్య , జాయింట్ సెక్రెటరీగా హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా సైపుల్ల షరీఫ్ లు ఎన్నికయ్యారు. లైబ్రరీసెక్రటరీగా ఎం.లావణ్య, లేడీ రిప్రజెంటేటివ్ గా బివిఎన్ లత,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సురేష్ కమ్మెటలు తమ సమీప ప్రత్యర్థులపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారి గా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది సుభాష్ గుప్తా తెలిపారు. కాగా కార్యవర్గ సభ్యులుగా జె అఖిల రావు, సిహెచ్ అర్చన గౌడ్, కళ్యాణి, తన్నీరు శ్రీకాంత్,పద్మావతి, రామకృష్ణ, భాను ప్రసాద్ లు ఎన్నికైనట్లు వెల్లడించారు. కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఏప్రిల్ మొదటి వారంలో బాధ్యతలు స్వీకరించనుంది. నూతన కార్యవర్గం ఏడాది కాలం పదవిలో కొనసాగనున్నది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు న్యాయవాదుల సంక్షేమానికి, కోర్టులో కావాల్సిన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.



## సుంకిరెడ్డి సహకారంతో 35 మంది మహిళలకు ఉద్యోగావకాశాలు

**ఆమనగల్లు,విశాలభారతి:**

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మరో 35 మంది మహిళలకు తుక్కగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందిస్తూ,అన్ని సామాజిక వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు, ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పని చేస్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా మరింత మంది మహిళలు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులతో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రవి యాదవ్, జాన్సీ,గంగా,తదితరులు పాల్గొన్నారు.

## సిరులు కురిపించిన వేలం



**మద్దూర్,విశాలభారతి:**

స్థానిక పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రైతు బజార్, పశువుల సంత వేలం పాట నిర్వహించారు. ఇందులో 22 మంది పశువుల సంతకు 20 మంది దరఖాస్తు దారులు పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించడంతో థాయ్ బజార్ కు గాను జీడి వెంకట్ రాములు రూ. 16 ,28,432, పశువుల సంతకు బండి నాగేందర్ గౌడ్ రూ. 20 ,31,265 గాను వేలంపాటను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎల్ రాము నాయక్ , వెంకటేష్ ,అంజి పాల్గొన్నారు.





# ఘనంగా షబ్ ఎ ఖదర్ (లైలతుల్ ఖదర్)

**ఆమనగల్లు,విశాలభారతి:**

ఇస్లాం ధర్మంలో అత్యంత పవిత్రమైన ఘనమైన రాత్రి షబ్ఎ ఖదర్ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. రంజాన్ నెలలో వచ్చే పవిత్ర రాత్రి ముస్లిం సోదరులు జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలలో నిమగ్నమై అల్లహ్ కృప కోసం దువా చేశారు. రంజాన్ నెల తొలి రోజు నుంచే మొదలు పెట్టిన ఖురాన్ పఠనాన్ని ఈ రోజున పూర్తి చేస్తారు. మత పెద్దలు ఖురాన్ వెలుగులో జీవితాన్ని పాటించాల్సిన విధి విధానాలను వివరిస్తారు. ఈ రాత్రిని లైలతుల్ ఖదర్ అని కూడా పిలుస్తారు. పండుగ వాతావరణం నేపథ్యంలో మసీదులను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆరాధనలకు సమానమైన పుణ్య ఫలాన్ని అందించే షబ్ ఎ ఖదర్ వేడుకలకు అన్ని మసీదులను దీపాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆమనగల్లు, కడ్తాల్ తలకొండపల్లి, మాడుగుల మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు రాత్రి షబ్ ఎ ఖదర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదులలో రాత్రి ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు మౌలానా లు బయాన్ నిర్వహించారు. ఆయా మసీదులలో వివిధ మౌలానాలు మాట్లాడుతూ అలా చెప్పిన దైవ దారిన నడిచి పరుల హితం కోరుకోవాలని ముస్లిం సోదరులు రంజాన్ నెలలో వచ్చే షబ్ఎఖదర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ మాసంలో పుణ్య కార్యాలలో జకాత్ చేయడం అత్యంత ప్రాధాన్యం అని జకాత్ అంటే సాధారణ దాన ధర్మాలు కాకుండా తమ సంపాదనలో నిర్ణిత భాగాన్ని పేద బడుగు ప్రజలకు అందజేయడం లేదా డబ్బు రూపంలో గాని వస్త్రాలు ఆహార ధాన్యాలు అన్నదానం ఇతరత్రా రూపాల్లో గాని జకాత్ ఇవ్వాలని వారు తెలిపారు అనంతరం ఆయా మసీదులలో దువా జాగరణ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అల్విదా జుమ్మారంజాన్ మాసం జుమ్తులవిదా (చివరి శుక్రవారం) నమాజును ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేశారు. మండలం, గ్రామాల్లోని ముస్లింలు ఆల్ విదా జుమ్మా ప్రత్యేక నమాజుతో మసీదులు కిటకిటలాడాయి. మసీదుల్లో ఇమామ్ లు నమాజు చేయించడంతో పాటు దువా కార్యక్రమం చేశారు. పేదలను ఆదుకోవాలని, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో గడపాలని దైవాన్ని ప్రార్థించారు. పట్టణంలోని జామియా మసీదు, మహమ్మదీయ మసీదు, హామదే హిలాల్ మసీదు తదితర మసీదుల్లో జరిగిన సామూహిక శుక్రవారం ప్రార్థనల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర ఖురాన్ పఠనం కొనసాగింది..



## సీఎం మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

- బహుజన విద్యార్థి సంఘాలు ఓయూ జేఏసీ డిమాండ్

**విశాలభారతి,ఓయూ:**

కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రెండు మంత్రి పదవులు ఇవ్వాలని శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో బహుజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘాలు జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ మాట్లాడుతూ గత బిఅరెస్ ప్రభుత్వం మాదిగలకి తీరని ద్రోహం, తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అందుకు ప్రతిగా మాదిగలు గత ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీకి ఓట్లు వేయాలని కాళ్లకు బలపం కట్టుకొని ఊరూరా తిరిగి ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించారన్నారు. నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం లో మరియు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో మాత్రం మాదిగలకు కొంత వరకు న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో మాదిగలకు ఎంపీ సీట్లలో న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్ ,లక్ష్మణ్ అంబేద్కర్, అఖిల్ సంపంగి, నరేందర్, రాజేష్, శివ శంకర్, సత్యం, చరణ్, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి లంబాడీలు రుణపడి ఉంటారు

- గోర్ బోలి భాషను గుర్తించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.

**సూర్యాపేట, విశాలభారతి:**

ఎన్నో ఏండ్లుగా తమ భాషను అధికారికంగా గుర్తించాలని పోరాడుతున్న లంబాడీల ఆకాంక్షను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయడంతో లంబాడీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ ధరావతు వీరన్న నాయక్, మాజీ జడ్పిటిసి జాటోతు రాజేష్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యకులు పి. ధారాసింగ్ లు అన్నారు. లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు. లంబాడీలు తమ భాష అయిన గోర్ బోలి భాషను అధికారికంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుంటుందని నమ్మకం తమకు మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే గోర్ భోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని యావత్ గిరిజన జాతి హర్శిస్తుందన్నారు. గోర్ బొలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్, చత్రు నాయక్, వాసు నాయక్, డీ.మంగత్య నాయక్, వీరు నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, మహేశ్ నాయక్, రామ్ సింగ్, కిషన్ సింగ్ తదితరులు ఉన్నారు.

## ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అండేకార్ యాదిలాల్



**ఆమనగల్లు,విశాలభారతి:**

ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ న్యాయ వాది అండేకార్ యాదిలాల్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది, మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ పర్యవేక్షణలో ఆమనగల్లు కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయ వాదులు సమావేశమై బార్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆవనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికిచెందిన అండేకార్ యాదిలాల్, ఉపాధ్యక్షులుగా ఏ.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుడు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శి ఎం.విజయ్కుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్ గా వస్పుల మల్లేశ్ లు ఎన్నికయ్యారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీకి ఎన్నిక పత్రాన్ని అందజేసి బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించి అభి నందించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని యాదిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణశర్మ, జగన్, మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి,కృష్ణయ్య, వెంకట్ గౌడ్, మల్లేశ్, శ్రీను, మురళీ, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట, విశాలభారతి**

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ను దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో శివాలయ ఫోటోలతో మొట్ట మొదటి సారిగా నూతన ఉగాది సంవత్సర క్యాలెండర్ విడుదల చేశామన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ మొగిలి ఎల్లయ్య భక్తులు కరుణశ్రీ, మంటిపల్లి వెంకన్న, జేరిపోతుల ప్రసాద్, అబ్బూరి వినోద్ బాబు, పర్వతం మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
29.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
8
vishalabharathi Telugu Daily





# రైతులపై దాడులకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

- రైతాంగం పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి.
- ఎస్కేయం డిమాండ్

**సూర్యాపేట,విశాలభారతి:**

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రంలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతాంగం పై పోలీసులు కర్కశంగా దాడి చేసి రైతుల శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మందారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతుల శిబిరాలను తొలగించి అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ కే యం దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్న రైతులపై పంజాబ్ రాష్ట్రంలో ఉన్న ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రైతుల శిబిరాలను ధ్వంసం చేసి 600 మంది రైతులను అరెస్టు చేసి 300 పైగా మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని, ప్రభుత్వం తక్షణమే రైతులపై పెట్టిన కేసులను వెంటనే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కు నుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, బోల్క పవన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు



**ఆర్మూర్,విశాలభారతి:**

నందిపేట్ మండల కేంద్రంలో ని మైనార్టీ ఫంక్షన్ హాలులో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎండీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ వసంత్ రావు,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్,మైనార్టీ నాయకులు ఇసుబ్,జమీల్,హైమద్,కదిర్,అఫ్జల్,నాయకుకులు బైండ్ల ప్రశాంత్,పీరాజీ నాగరాజు,హరీష్,లింగం,సుధాకర్ గౌడ్,డిష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమం

- పెండిగు బిల్లులు చెల్లించాలి
- ముఖ్యమంత్రికి మాజీ సర్పంచులు పోస్టు కార్డుల ద్వారా వినతి

**ఆమనగల్లు,విశాలభారతి:**

తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీల లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండల కేంద్రంలో పోస్టాఫీసు దగ్గర సర్పంచులతో కలిసి ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు.అనేక నిరసనలు,ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు..ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమం నకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రికి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు



ఎందుకు విడుదల చేయడం లేదని అడిగారు. హంగులు,ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధాచేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపైధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గుప్తా,మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్,నక్కపోతు యాదయ్య,భాగ్యమ్మ జంగయ్య,లోక్యా నాయక్,సులోచనా సాయిలు,హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు మంజులా చంద్రమౌళి,రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య,మంగలపల్లి నర్సింహ్మా,ఉపసర్పంచులు రామకృష్ణ,వినోద్,మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,గోపాల్ గౌడ్,గురిగళ్ల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కి సుప్రీం కోర్టులో ఊరట

- అరెస్ట్ చేయొద్దు అంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు..



**ఆర్మూర్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా మోకిలా చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి పై నమోదైన కేసులో ఆయనకు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జీవన్ రెడ్డిని అరెస్టు చేయవద్దంటూ పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆ కేసులో విచారణకు పోలీసులకు సహకరించాలని జీవన్ రెడ్డికి సూచించింది. తన భూమిని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి బలవంతంగా లాక్కున్నారని సామ దామోదర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదైన విషయం తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో పాటు, ఆయన భార్య రజిత రెడ్డి, తల్లి రాజుబాయి లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించి తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టు మెట్లు ఎక్కారు. కానీ రాష్ట్ర హైకోర్టు జీవన్ రెడ్డి భార్య రజిత రెడ్డి, తల్లి రాజుభాయి లకు బెయిల్ మంజూరు చేసి, జీవన్ రెడ్డి బెయిల్ కోసం వేసిన పిటిషన్ ను డిస్మిస్ చేసింది. దీంతో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ను సంప్రదించారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లివ్ పిటిషన్ దాఖలు చేయగా సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్ గీ, నిరంజన్ రెడ్డిలు వాడి వేడిగా వాదనలు చేయగా జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జీవన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో శుక్రవారం రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మోకిలా పోలీస్ స్టేషన్ కు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి.. సామా దామోదర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు పై నమోదైన కేసు విషయంలో విచారణకు హాజరయ్యారు.



# ముస్లిం లకు అండగా కాంగ్రెస్ పార్టీ

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:**

ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16,19 వార్డు ఖమ్మం రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా మఖ్ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంలో 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తు అల్లాను తలుచుకుంటూ ప్రార్ధనలు చేస్తారన్నారు. గతంలో సూర్యాపేట మున్సిపాలిటి 34 వార్డులు ఉన్నప్పుడు 4 సీట్లు జనరల్ రిజర్వేషన్ ఉన్నప్పుడు ముస్లిం లకు కేటాయించిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని తెలిపారు. ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పించారని అన్నారు. మత పెద్దలు ఇమామ్ ముఫ్తి అస్రార్ ఖాన్ కోరిన విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి వద్ద ప్రభుత్వ స్థలంను ముస్లిం బాలికల అరబిక్ పాఠశాలను విశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో మాట్లాడి స్థలం మంజూరు కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీర్ రెడ్డి లతో మాట్లడి స్థలం కేటాయిస్తామని అన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ పధకాల అమలులో ముస్లిం సోదరులు నేరుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని కలిసి తెలియజేయవచ్చని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్,శబరి, గుణగంటి వంశీ, అయూబ్ ఖాన్, నాగుల వాసు, రావుల రాంబాబు, నర్సింగ్ మహేష్,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలి
- వంగర ఎస్సై దివ్య

**విశాలభారతి,భీమదేవరపల్లి :**



మధ్యప్రదేశ్ కు సంబంధించిన కొంతమంది ముఠా వ్యక్తులు కార్ గ్యాంగ్, చెడ్డి గ్యాంగ్ అర్ధరాత్రి ఇళ్లలోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న బంగారం, నగదు దోచుకొని వెళ్లడానికి వరంగల్ నగరంలో ప్రవేశించారు. మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాత్రి తాళాలు వేసిన ఇళ్లల్లో ఎలాంటి విలువైన వస్తువులు దాచకుండా ఉండాలని, ప్రజలు ధైర్యంగా ఉండాలని ఎస్సై దివ్య సూచించారు.



# మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఇఫ్తార్ విందులు

**ఆమనగల్లు,విశాలభారతి:**

హిందూ ముస్లింల ఐక్యతతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం కడ్తాల పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా గౌస్ భాయ్ అయ్యప్ప గురు స్వాములకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఇస్తా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ ప్రాంతంలో హిందూ ముస్లిం అన్నదమ్ముల వలె కలిసి ఉండి ఒకరి పండుగలకు ఒకరు పిలుచుకుంటూ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుతుంటారని గుర్తు చేశారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములైన భీమ్, విజయ్, శ్రీశైలం, బిక్యా నాయక్, శ్రీను, జగత్ రెడ్డి లకు గౌస్ భాయ్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వార్డు మెంబర్ నరేందర్ రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు రఘు, ఉపాధ్యక్షుడు జావిద్, బి ఆర్ ఎస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్ నాయకులు ఖలేద్, మహేష్, సురేష్, శ్రీకాంత్, గోపి, శ్రీను తదితరు పాల్గొన్నారు.



# సువెన్ కంపెనీ భద్రత వారోత్సవాల ముగింపు

**సూర్యాపేట, విశాలభారతి:**

సువెన్ కంపెనీలో కార్మికులనోరు భద్రనోట్లో నా త వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం స్థానిక సువెన్ ఫార్మా సూటికల్స్ లిమిటెడ్ కంపెనీ ఆవరణలో నిర్వహించిన 54వ జాతీయ భద్రత ముగింపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.వి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో పనిచేయాలని ఆమె సూచించారు. కంపెనీ యాజమాన్యం అందజేస్తున్న భద్రత పరికరాలని ప్రతి ఒక్కరు ధరించి బాధ్యతగా కంపెనీలో పనిచేయాలని నల్గొండ జిల్లా డిప్యూటీ చీఫ్ ఇనస్పెట్రా ఆఫ్ ఫ్యాక్టరీస్ కేవీ శ్రీదేవి తెలిపారు. కంపెనీ యాజమాన్యం అందజేస్తున్న భద్రత పరికరాలను ధరించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై, కార్మికులపై ఉందన్నారు. ఉద్యోగ నిర్వహణ లో కాకుండా మనం చేస్తున్న ప్రతి పనిలోనూ జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. అనంతరం కంపెనీ ఆవరణలో ఏర్పాటుచేసిన భద్రతా పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కెవి శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పివి రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం రమేష్ బాబు, ప్రొడక్షన్ ఎంవీ రమణ, డి వి శేషగిరి, డి సుధాకర్, మెయింటెనెన్స్ పి జె రాయుడు, స్టోర్స్ మేనేజర్ టి శ్రీనివాస్,క్వా సి మేనేజర్ అర్ వి.రమణ, హెచ్ఆర్ అండ్ అడ్మిన్ సీనియర్ మేనేజర్ బగ్గు వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ దుస్సా సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామ నవమి వేడుకలకు ఆహ్వానం

**సూర్యాపేట,విశాలభారతి:**

ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో జరుగు శ్రీ రామ నవమి వేడుకలకు హాజరు కావలసినది గా కోరుతూ శుక్రవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మందిర కమిటీ సభ్యులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు కోశాధికారి సోమా అశోక్ తోపాటు కమిటీ సభ్యులు వాసా చంద్ర శేఖర్,సోమ సుమన్ తదితరులు ఉన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## అప్పట్లో రజనీ.. ఇప్పుడు జూ.యన్టీఆర్ ..

ఒకప్పుడు ఇండియన్ సినిమా అంటే హిందీ చిత్రాలనే భావించేవారు విదేశీయులు. ఆ ముద్రను చెరిపేసి నేడు వరల్డ్ వైడ్ సౌత్ మూవీస్ అదరహో అనిపిస్తున్నాయి. వాటిలోనూ తెలుగు సినిమాలదే పైచేయి కావడం విశేషం. అందులో జూనియర్ యన్టీఆర్ మూవీ 'దేవర' కు జపాన్ లో ఓ స్పెషల్ క్రేజ్ నెలకొనడం చూస్తే... ముప్పై ఏళ్ళ క్రితం రజనీకాంత్ గుర్తుకు వస్తున్నారని సినీజనం అంటున్నారు.యంగ్ టైగర్ యన్టీఆర్ నటించిన 'దేవర' గత సంవత్సరం సెప్టెంబర్ 27న విడుదలై భలేగా సందడి చేసింది. ఈ మార్చి 28న 'దేవర'ను జపాన్ దేశంలో విడుదల చేశారు. ఈ సినిమా ప్రమోషన్స్ నిమిత్తం జపాన్ వెళ్ళిన యంగ్ టైగర్ కు అక్కడ లభించిన అపూర్వ ఆదరణ ఇప్పటి దాకా ఏ ఇండియన్ స్టార్ కు దక్కలేదని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. జపాన్ సినీఫ్యాన్స్ యంగ్ టైగర్ ను మొట్టమొదట 'ట్రిపుల్ ఆర్' లో చూశారు. అందులో కొమురం భీమ్ పాత్రలో యన్టీఆర్ ప్రదర్శించిన నటన జపాన్ వారిని భలేగా ఆకట్టుకుంది. దాంతో కొంతమంది యన్టీఆర్ పై అభిమానంతో తెలుగు భాషను కూడా నేర్చుకున్నామని చెప్పడం ఎంతో విశేషంగా మారింది. ఓ జపాన్ యువతి తెలుగులో మాట్లాడుతూ యన్టీఆర్ తో ఆటోగ్రాఫ్ తీసుకొనే వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దాంతో జపాన్ లో యన్టీఆర్ కు ఫ్యాన్స్ బ్రహ్మరథం పట్టారు. యన్టీఆర్ హవా చూస్తోంటే ముప్పై ఏళ్ళ క్రితం జపాన్ లో రజనీకాంత్ 'ముత్తు'కు లభించిన ఆదరణ గుర్తుకు వస్తోందని సినీఫ్యాన్స్ అంటున్నారు. అయితే అప్పటి కన్నా ఇప్పుడు సినీ ఫ్యాన్స్ సంఖ్య పెరగడం వల్ల యంగ్ టైగర్ కే ఎక్కువ ఫాలోయింగ్ కనిపించిందని చెబుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎందరో సినీఫ్యాన్స్ కు, మేకర్స్ కు స్ఫూర్తినిచ్చిన సినిమా దిగ్గజం అకిరా కురోసావా జన్మించిన జపాన్ లో మన ఇండియన్ మూవీస్సందడి చేయడం నిస్సందేహంగా అభినందనీయమే. 1996లో రజనీ 'ముత్తు'కు లభించిన క్రేజ్ మళ్ళీ 'త్రీ ఇడియట్స్', 'ధూమ్-3' సినిమాలతో ఆమిర్ ఖాన్ కు దొరికింది. ఆ పై రాజమౌళి 'బాహుబలి - ద కంక్లూజన్' మెరుపులు మెరిపించింది. తరువాత వచ్చిన రాజమౌళి 'ట్రిపుల్ ఆర్' సైతం జపాన్ లో బంపర్ హిట్ గా నిలచింది. అందువల్లే ఇప్పుడు 'దేవర' ప్రమోషన్స్ లో యంగ్ టైగర్ కు కనీవినీ ఎరుగని రీతిలో ఆదరణ లభించిందని చెప్పవచ్చు.



## మహేష్‌తో సినిమా..
## బోయపాటికి ఇంకా ఆశ ఉందా..?

టాలీవుడ్ మాస్ యాక్షన్ డైరెక్టర్స్ లో బోయపాటి శ్రీను ఒకరు. మిగతా సినిమాలు ఎలా ఉన్నా సరే ఆయన తీసే సినిమాలకు ఒక లెక్క ఉంటుంది. బోయపాటి సినిమా అంటే ఊర మాస్ బొమ్మ అనేలా ఆడియన్స్ మైండ్ లో ఫిక్స్ అయ్యేలా చేసుకున్నాడు. అఖండ తో సూపర్ హిట్ అందుకున్న బోయపాటి శ్రీను నెక్స్ట్ అఖండ 2 తో వస్తున్నాడు. ఈ సినిమా విషయంలో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అఖండ 2 సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలిసిందే. అప్పుడు ఇప్పుడు అనుకోవడమే తప్ప అది సాధ్య పడలేదు. ఐతే బోయపాటి శ్రీను తో మహేష్ సినిమా ఇక మీదట సాధ్యం కాదనే చెప్పొచ్చు. ఎందుకంటే రాజమౌళి సినిమాతో మహేష్ ఇంటర్నేషనల్ స్టార్ గా క్రేజ్ తెచ్చుకోబోతున్నాడు. సో జక్కన్నతో తీశాక మళ్లీ అదే రక్తపాతం సినిమాలు చేస్తాడని చెప్పలేం.మహేష్ ని ఎగ్జైట్ చేసే కథ రాసుకుంటే అది కూడా పాన్ ఇండియా అప్పీల్ ఉంటుందని అనిపిస్తే మాత్రం బోయపాటి కి మహేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. ఐతే జక్కన్న సినిమా కోసం మహేష్ దాదాపు 3 ఏళ్లు టైం ఇచ్చాడు. నెక్స్ట్ సినిమా ఎవరితో అన్నది క్లారిటీ లేదు. బోయపాటి శ్రీను మాత్రం తెలుగు ఆడియన్స్ మిస్ అవుతున్న కల్ట్ మాస్ సినిమాలే చేస్తూ తన ఫ్యాన్స్ ని అలరింపచేస్తున్నాడు. ఫ్యూచర్ లో మహేష్ తో బోయపాటి సినిమా చేస్తాడా అన్నది తెలియదు కానీ డైరెక్టర్ మాత్రం సూపర్ స్టార్ తో సినిమా ఆశ వదులుకోవట్లేదని తెలుస్తుంది. ఐతే సూపర్ స్టార్ ఫ్యాన్స్ కూడా బోయపాటి శ్రీను సినిమాల్లో మహేష్ బాబు అనగానే ఆహా ఆ ఊహే ఎంత బాగుందో అన్నట్టుగా ఫీల్ అవుతున్నారు. మరి బోయపాటి కి ఏమాత్రం లక్ ఫేవర్ చేసినా బాబుతో సినిమా పడే ఛాన్స్ ఉంటుంది.



## అందమైన స్టైలిష్ బేబమ్మ!

ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో అర డజనుకు పైగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఉప్పెన తర్వాత కూడా ఈమె నటించిన రెండు మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కానీ ఆ తర్వాత నుంచి ఈమె డౌన్ ఫాల్ మొదలైంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడి యొక్క క్రేజ్ తగ్గింది. ఇటీవల ఈమెకు తెలుగులో సినిమా ఛాన్స్‌లే దక్కడం లేదు. అయితే తమిళ్, మలయాళంలో ఈమె సినిమాలు చేస్తోంది.తెలుగులో చివరగా ఈమె శర్వానంద్‌తో కలిసి మనమే సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయితే ఓటీటీలో ఈ సినిమాకు మంచి స్పందన దక్కింది. సోషల్ మీడియాలో కృతి శెట్టికి మంచి ఫాలోయింగ్ ఉంది. ఈమె నటించిన సినిమాల వల్ల కంటే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తుంది. దాదాపుగా 9 మిలియన్‌ల ఫాలోవర్‌స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈమె తన ఫాలోవర్స్ కోసం అందమైన ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన స్టైలిష్ లుక్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది.ఒక అవార్డ్ వేడుకలో కృతి శెట్టి ఈ స్టైలిష్ ఔట్ ఫిట్‌లో కనిపించింది. బోల్డెన్ కలర్‌లో టాప్‌తో బ్లాక్ కలర్ బోటమ్‌తో కృతి శెట్టి ఆకట్టుకుంది. పెద్దగా స్కిన్‌షో చేయకుండానే చూపించాల్సినంత చూపిస్తూ ఆకట్టుకున్న కృతి శెట్టి ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. ఈ ఫోటోల్లో మరోసారి కృతి శెట్టి తన అందమైన రూపంతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే ఈ ఫోటలతో కృతి శెట్టి మరికొన్ని సినిమాల్లో ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఉప్పెన సినిమాలో బేబమ్మ పాత్రలో కనిపించిన కృతి శెట్టి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.